ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 01.03.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశంలో సూఫీ సంప్రదాయం తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈరోజు ముంబైలో, రేపు హైదరాబాద్ లో పర్యటిస్తారు.

3. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ మధ్య ఈరోజు వాషింగ్టన్‌లో వివాదాస్పద చర్చలు జరిగాయి.

4. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్‌లో భాగంగా లాహోర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన కీలకమైన గ్రూప్ బి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది.

--------------------

**MORN. PM – KHUSRAU**

భారతదేశంలో సూఫీ సంప్రదాయం తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. నిన్న న్యూఢిల్లీలోని సుందర్ నర్సరీలో జరిగిన జహాన్-ఎ-ఖుస్రో సూఫీ సంగీత ఉత్సవానికి హాజరైన సందర్భంగా ఆయన ఈ విషయం చెప్పారు. ఏ దేశ సంస్కృతి అయిన తన నాగరికత, పాటలు, సంగీతం ద్వారా సుసంపన్నం అవుతుందని నరేంద్ర మోదీ అన్నారు. జహాన్-ఎ-ఖుస్రో ను నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు దేశ సంస్కృతి కళకు ముఖ్యమైనవని ఈ కార్యక్రమం ప్రజల హృదయాల్లో చోటు సంపాదించి విజయవంతమైందని అన్నారు.

**బైట్ - మోదీ**

కాగా రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం గ్రాండ్ సూఫీ సంగీత ఉత్సవం 25వ వార్షికోత్సవం జరుగుతోంది. రూమి ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ ఉత్సవం రేపటి వరకు కొనసాగుతుంది. అమీర్ ఖుస్రోవు వారసత్వాన్ని గౌరవించేందుకు ఈ ఫౌండేషన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకచోటకు ఆహ్వానిస్తోంది.. 2001లో ప్రఖ్యాత చిత్రనిర్మాత, కళాకారుడు ముజఫర్ అలీ స్థాపించిన ఈ ఉత్సవం సూఫీ సంస్కృతి, సంగీతాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రధానమంత్రి TEH బజార్‌ను సందర్శించారు. ఇక్కడ ఒక జిల్లా – ఒక హస్త కళావస్తువు వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడక్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన ఏర్పాటు చేశారు., దేశవ్యాప్తంగా ఉన్న అద్భుతమైన కళాఖండాలు, హస్తకళలు, చేనేత వస్త్రాలపై లఘు చిత్రాలు ప్రదర్శిస్తున్నారు.

**NSD**

-----------------------

**MORN. PM-NXT CONCLAVE**

ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే NXT సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యూస్ఎక్స్ వరల్డ్ ఛానల్ ను కూడా ప్రారంభిస్తారు. ఈ సదస్సు కోసం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సమీకరించినందుకు ఐటీవీ నెట్‌వర్క్ ను, ప్రధానమంత్రి సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రశంసించారు. ఈ సదస్సు లో ఖచ్చితంగా ఫలవంతమైన చర్చలు జరగాలని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------

**MORN. VP- MUMBAI**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు ముంబైలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఉప రాష్ట్రపతి ముంబైలోని కె.పి.బి. హిందూజా కాలేజ్ ఆఫ్ కామర్స్ వార్షిక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కాగా రేపు ఉపరాష్ట్రపతి తెలంగాణాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ఐఐటి హైదరాబాద్ ను సందర్శించి, అధ్యాపకులు, విద్యార్థులతో ముచ్చటిస్తారు. నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో ఉపరాష్ట్రపతి పాల్గొని, రేపు రాత్రికి కొత్త ఢిల్లీకి తిరిగి వెళతారు. ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**NSD**

-----------------------

**ORN. PM-AGRICULTURE WEBINAR**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మధ్యాహ్నం న్యూఢిల్లీలో వ్యవసాయం గ్రామీణ పురోభివృద్ధి పై జరిగే బడ్జెట్ అనంతర వెబినార్‌లో దృశ్య మాధ్యమం ద్వారా ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కూడా పాల్గొంటారు. 2025 బడ్జెట్ కేటాయింపులను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన వ్యూహరచన చేయడానికి సంబంధిత వర్గాలను చర్చలో పాల్గొనేలా చేయడం ఈ వెబినార్ లక్ష్యం. కాగా ఈ వెబినార్ లో వ్యవసాయ వృద్ధి, గ్రామీణ పురోభివృద్ధిపై దృష్టి సారిస్తారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా ఈ కార్యక్రమంలో తన అభిప్రాయాలను పంచుకుంటారు.

**NSD**

------------------------

**JITENDRA INDIA-EU**

శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న న్యూఢిల్లీలో యూరోపియన్ యూనియన్ కమిషనర్ ఆండ్రియస్ కుబిలియస్ నేతృత్వంలోని అంతరిక్ష రంగ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందానికి ఆతిథ్యం ఇచ్చారు. అంతరిక్ష పరిశోధన రంగంలో భారత్, యూరప్ మధ్య భవిష్యత్తు సహకారంపై ఈ ప్రతినిధి బృందంతో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా EU ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి డాక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, అంతరిక్షంలో భారతదేశం-EU పరస్పర చర్చలకు సుదీర్ఘ చరిత్ర ఉందని అవి మరింత బలంగా పెరుగుతున్నాయని ఆయన చెప్పారు. గత దశాబ్దంలో అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచ ప్రమాణికంగా సాధించిన విజయాలను ఆయన వివరించారు. ఉపగ్రహాలను

నిర్మించడం, ప్రయోగించడం, వాటి పనితీరును నిర్వహించడంలో భారత్ స్వతంత్ర సామర్థ్యాలను సంపాదించిన జితేంద్ర సింగ్ అన్నారు.

**NSD**

------------------------

**AMIT SHAH-MEETING**

దేశంలోకి రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు ప్రవేశించడానికి, తరువాత వారికి ఆశ్రయం కల్పించడానికి సహాయ పడే మొత్తం వ్యవస్థపై కఠిన చర్య తీసుకోవాలని హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. అక్రమంగా దేశంలో చొరబడే వారి వల్ల జాతీయ భద్రతకు ముప్పు ఉందని, ఈ సమస్యను కఠిన పైఖరితో అణచివేయాలని కోరారు. అమిత్ షా నిన్న కొత్త ఢిల్లీలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, రాష్ట్ర హోంమంత్రి అశీష్ సూద్, పోలీస్ కమిషనర్ తదితర సీనియర్ అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఢిల్లీలోని జోడు ఇంజన్ల ప్రభుత్వం అభివృద్ధి కోసం రెట్టింపు వేగంతో కృషి చేసి, సురక్షితమైన ఢిల్లీ కోసం పాటుపడుతుందని హోంమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

**NSD**

------------------------

**TRUMP-ZELENSKY**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ మధ్య ఈరోజు వాషింగ్టన్‌లో  వివాదాస్పద చర్చలు జరిగాయి. అరుదైన ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయడానికి ఇరు దేశాల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. రష్యాతో జరుగుతున్న తమ యుద్ధం పరిష్కారం కోసం చర్చలు

జరపడంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఎటువంటి రాజీ పడకూడదని తాను డొనాల్డ్ ట్రంప్‌తో చెప్పానని అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఖనిజ సంపదను పంచుకోవడానికి సంబంధించిన ఒప్పందంపై ఇరు దేశాల మధ్య సమావేశానికి ముందు ఇద్దరు నేతల మధ్య సంభాషణ జరిగింది. అయితే ఈ సమావేశం తర్వాత సోషల్ మీడియా పోస్ట్ లో అధ్యక్షుడు ట్రంప్ ఒక సందేశం పెడుతూ శాంతికి సిద్ధంగా ఉన్నప్పుడు అధ్యక్షుడు జెలెన్స్కీ వైట్‌హౌస్‌కు తిరిగి రావచ్చునన్నారు. కాగా ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చినందుకు అమెరికా, కాంగ్రెస్, అమెరికన్ ప్రజలకు అధ్యక్షుడు జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్‌కు న్యాయమైన, శాశ్వత శాంతి అవసరమని, అందు కోసమే వారు కృషి చేస్తున్నారని జెలన్ స్కీ అభినందించారు.

**NSD**

------------------------

**MORN. RBI - PENALTY**

హాంకాంగ్, షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (HSBC) నియంత్రణ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు రిజర్వ్ బ్యాంక్ (RBI) 66 లక్షల 60 వేల రూపాయల జరిమానా విధించింది. ఈ ఉల్లంఘనలలో నో యువర్ కస్టమర్ (KYC) నిబంధనలలో లోపాలు, తదితర వైఫల్యాలు ఉన్నాయి. HSBC యాంటీ-మనీ లాండరింగ్ (AML) హెచ్చరిక మూసివేతలను అవుట్‌సోర్స్ చేసిందని, రిపోర్టింగ్ బాధ్యతలను పాటించడంలో విఫలమైందని ఒక తనిఖీలో RBI కనుగొంది. KYC నిబంధనలు, రుణ వర్గీకరణ నియమాలతో సహా నియంత్రణ మార్గదర్శకాలను పాటించనందుకు IIFL సమస్తా ఫైనాన్స్ లిమిటెడ్‌పై 33 లక్షల రూపాయలకు పైగా జరిమానాను కూడా RBI విధించింది.

**NSD**

------------------------

**DG-PRAGYA-NAGALAND-VISIT**

ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్రగ్యా పలివాల్ గౌర్ నిన్న కోహిమాలో నార్త్ ఈస్ట్ జోన్ మండలంలోని ఆకాశవాణి స్టేషన్ల రెండు రోజుల కార్యక్రమం, వాణిజ్య సమావేశం చివరి రోజున ప్రసంగించారు. ఆకాశవాణి అధికారులు తమ కార్యక్రమాలు, కేంద్రాల పూర్తి బాధ్యతలను నెరవేర్చవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రజా ప్రసార సంస్థగా ఆకాశవాణి ప్రత్యేకతను డాక్టర్ గౌర్ స్పష్టం చేశారు. ఆకాశవాణి సృజనాత్మక రంగంలో రాణిస్తోందని, ఆకాశవాణి ప్రసారాల వ్యాప్తికి ఎంతో అవకాశం ఉందని ఈ సందర్భంగా చెప్పారు.

**NSD**

------------------------

**ICC CHAMPIONS TROPHY CRICKET**

ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్‌లో భాగంగా లాహోర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన కీలకమైన గ్రూప్ బి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. 274 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా 12.5 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 109 పరుగులు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోయింది. రెండు జట్లకు చెరో పాయింట్ లభించింది. గ్రూప్ ఎ నుండి ఇప్పటికే బారత్, న్యూజిలాండ్ సెమీఫైనల్స్ లో ప్రవేశించాయి. గ్రూప్ బిలో ఆస్ట్రేలియా 4 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, ఆఫ్ఘనిస్తాన్ 3 పాయింట్లతో మూడవ స్థానంలో ఉంది. కాగా టోర్నమెంట్ నుండి ఇప్పటికే నిష్క్రమించిన ఇంగ్లాండ్ నాల్గవ స్థానంలో కొనసాగుతోంది. ఈ సాయంత్రం కరాచీలోని నేషనల్

స్టేడియంలో జరిగే చివరి గ్రూప్ B మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌తో తలపడుతుంది.

**NSD**

-----------------------

**VISHNU MP-I**

**01.03.2025**

**MORN. VP- MUMBAI**

Vice-President Jagdeep Dhankhar will visit Mumbai in Maharashtra today. During the visit, the Vice-President will attend the Annual Day Function of K.P.B. Hinduja College of Commerce in Mumbai.

**<><><> CB/Anand/0523 HRS**

**VISHNU MP-I**

**01.03.2025**

**MORN. PM-NXT CONCLAVE**

Prime Minister Narendra Modi will attend the NXT conclave at Bharat Mandapam in New Delhi today. During the programme, the channel NewsX World will also be launched. In a social media post, the Prime Minister complimented the iTV Network and Foundation for bringing together people from different walks of life for this conclave. He further expressed hope that this conclave will surely be characterised by fruitful deliberations.

**<><><> CB/PALLAVI/0521 HRS**

**VISHNU MP-I**

**01.03.2025**

**MORN. PM-AGRICULTURE WEBINAR**

Prime Minister Narendra Modi will virtually address a daylong Post-Budget Webinar on Agriculture and Rural Prosperity in the afternoon in New Delhi today. The event would be joined by all the Union Ministers. The webinar aims to engage stakeholders in a focused discussion and strategizing the effective implementation of the 2025 Budget

announcements. It will focus on agriculture growth and rural prosperity, ensuring a collaborative approach to realize the vision outlined in the budget.

Union Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan will also present his views during the event. The goal of this webinar is to facilitate dialogue, gather insights, and ensure timely and coordinated actions towards achieving the set goals. It also aims to align key stakeholders, including private sector experts, industry representatives, and subject matter specialists, in the implementation of the 2025 Budget for 'Agriculture and Rural Prosperity' through structured, sub-theme-focused webinars.

**<><><> CB/PALLAVI/0517 HRS**

**VISHNU MP-I**
**01.03.2025**
**MORN. PM - KHUSRAU**

Prime Minister Narendra Modi highlighted that Sufi tradition has created a distinct identity for itself in India. He said this while attending the Jahan-e-Khusrau Sufi music festival at Sunder Nursery in New Delhi yesterday. Mr. Modi said the culture and civilization of any country is enriched through its songs and music. He appreciated Jahan-e-Khusrau, saying that events like this are important for the country's culture and art and this programme has made a place in the hearts of people which is its biggest success.

**(S/B- PM MODI)**

Prime Minister also extended his greetings to the entire nation on the occasion of Ramzan, which is about to begin.

The Grand Sufi Music Festival is celebrating its 25th anniversary this year. Organized by the Rumi Foundation, the festival will run until tomorrow. It has brought together artists from around the world to honor the legacy of Amir Khusrau. Founded in 2001 by renowned filmmaker and artist Muzaffar Ali, the festival continues to celebrate Sufi culture and music. During the event, the Prime Minister visited the TEH Bazaar, which features One District-One Product crafts, exquisite artifacts from across the country, short films on handicrafts and handlooms, and more.

**<><><> CB/SUPARNA/BHUPENDRA/0357 HRS**

**VISHNU MP-I**

**01.03.2025**

**ICC CHAMPIONS TROPHY CRICKET**

In the ICC Champions Trophy Cricket, Australia have qualified for the semi-finals after their crucial group B match against Afghanistan in Lahore, Pakistan, was washed out due to rain. Chasing a target of 274, Australia were at 109 for 1 in 12.5 overs when the match was halted by a downpour. Both the teams shared one point each. Australia now joins India and New Zealand, who have already secured their spots in the semi-finals from Group A.

Earlier, opting to bat first, Afghanistan posted 273 runs in 50 overs. Sediqullah Atal scored 85 runs from 95 balls, while Gulbadin Naib made 67 from 63 balls. For Australia, Ben Dwarshuis took three wickets. Australia now leads Group B with 4 points, while Afghanistan stands third with 3 points. South Africa, who also have 3 points, lies in second due to a better net run rate. England, already eliminated from the tournament, remains in fourth place after failing to open their account in the competition.

South Africa will take on England in the final group B match at the National Stadium in Karachi this evening. A win or a tie will ensure South Africa the final berth in the semifinals. However, Afghanistan can still qualify for the semis, if England defeats South Africa by 207 runs or more.

**<><><> VARIOUS SOURCES/0514 HRS**

**VISHNU MP-I**

**01.03.2025**

**MORN. RBI - PENALTY**

The Reserve Bank of India (RBI) has imposed a penalty of 66.6 lakh rupees on the Hongkong and Shanghai Banking Corporation Limited (HSBC) for violating regulatory guidelines. The violations include lapses in Know Your Customer (KYC) norms, failure to report unhedged foreign currency exposures, and opening ineligible savings accounts. Following a supervisory evaluation, RBI found HSBC had outsourced anti-money laundering (AML) alert closures and failed to comply with reporting obligations.

The RBI also imposed a penalty of 33.1 lakh rupees on IIFL Samasta Finance Limited for non-compliance with regulatory guidelines, including KYC norms and loan classification rules. In both the cases, RBI said

penalties were based on deficiencies in regulatory compliance and not affects those bank’s customer agreements.

**<><><> CB/PRARTHANA/DEVAPRIYO/MUMBAI/MAIL/0401 HRS**

**S N DAS: MS NP-II 28.02.2025**

**TRUMP-ZELENSKY**

Talks between the US and Ukraine to sign a deal on rare earth minerals have collapsed after a testy exchange between President Donald Trump and President Volodymyr Zelensky in Washington today. Ukraine President Zelensky said he told President Trump that there should be no compromise with Russian President Vladimir Putin in negotiating a resolution to the war. The meeting came ahead of the deal US-Ukraine deal on sharing Ukraine's mineral riches. In a social media post after the meeting, President Trump said that President Zelensky can come back to the White House when he is ready for peace. A scheduled joint news conference of the two leaders also cancelled after the meeting. Later in a social media post, President Zelensky thanked America, Congress, and the American people for their support to Ukraine. He said that Ukraine needs just and lasting peace and they are working exactly for that.

**<><>IANS/0230 HRS**

**GAURAV EP-I 28.02.2025**

**JITENDRA INDIA-EU**

Science and Technology Minister Dr. Jitendra Singh today hosted a high-level European Union delegation led by Commissioner Andrius Kubilius, along with space sector experts, in New Delhi. The delegation engaged in discussions regarding ongoing and future cooperation between India and Europe in the field of space exploration. Addressing the EU delegation, Dr. Singh highlighted that India-EU interactions in space have a long history and are growing stronger. He hailed India’s achievements in space as a global benchmark, acknowledging its growth in the space sector in the last decade. He said that India has acquired independent capabilities

in building, launching, and operating satellites, as well as deriving applications from these satellites to benefit society. Highlighting the long-standing cooperation between India and Europe in space exploration, Dr. Singh stated that the collaboration has been vast and enriching.

**<><>PALLAVI/1952 HRS**

**GAURAV::RZ EP-I**

**28.02.2025**

**DG-PRAGYA-NAGALAND-VISIT**

Director General of Akashvani, Dr. Pragya Paliwal Gaur, today stressed the importance of officials taking ownership of their respective programmes and kendras. She was speaking on the final day of the two-day Programme and Commercial Meeting of Akashvani Stations in the Northeast Zone in Kohima. Dr. Gaur highlighted the uniqueness of the public broadcaster, given that it operates in the creative field, and emphasized the vast potential for Akashvani's coverage.

**<><><><>**

**MARY/ MAIL/ KOHIMA/ 2103 HRS**